



# దానిమ్మపండు



దానిమ్మ పండ్లు ఎంత కమ్మగా ఉంటాయి. అందులో హైదరాబాదు దానిమ్మ పళ్లు చూస్తే ప్రాణంలేచి వస్తుందెవరికైనా. ఎర్రగా రక్తవర్ణంలో పంపరపనస కాయలంత లావున బలిసి పెచ్చుల్లోంచి ఎర్రటి గింజలు కెంపుల్లాగ అవుపిస్తూ వుంటాయి. అవంటే పడిచస్తాను నేను. నేనే కాదు, ఆ పళ్లు తినని వాళ్లు ఎవరూ ఉండరను కొంటాను.

కాని, మా హనుమంతరావుకు మాత్రం అవంటే గిట్టవు. వాటిని చూస్తేవరి పీడ తిండు కొంటాడు. నాకు ఒళ్లు మండుతుంది. తినే వస్తువును చూసి అలా ఏవగించుకొంటాడేమా అని. వాడలా చేస్తున్నాడని నేను మరీ ఎక్కువగా ప్రవర్తించేవాణ్ని. ఏ రోజున చూసినా ఇంట్లో దానిమ్మపండు ఉండేది. తిని తొక్కలు గదంతా పారేసేవాణ్ని. విత్తనాలు కొసిన్ని వాడి వీప మీద చల్లే వాడిని.

కాని, హనుమంతరావు అదోరకం మనిషి. తనకి నచ్చని పని ఏదైనా చేస్తే మొహం బాధగా పెడతాడు. అలా మొహం పెట్టినప్పుడు ఎదటి వాడు క్రుంగి కుదించుకుపోతాడు. పళ్లురాలేట్టు కొట్టినా అంత బాధనిపించదు.

శ్రీ

దుత్తా దుర్గాప్రసాద్


మొదటి
బహుమతి
కథ

అయినా, నేను మాటకు మరీ పెద్దరికంగా ప్రవర్తించేవాణ్ణి యీ వ్యవహారంలో. ఆ రోజు సాయంకాలం మునుసుబాపి మార్కెట్టుకుపోయి అర్ధ శేరు పళ్ళు కొనుక్కొచ్చాను యింటికి. రాత్రి తొమ్మిదయింది. మేముండేది మేడమీద రెండో అంతస్థులో. హనుమంతరావు భోంచేసి పదిమిదిన్నర కల్లా మేడమీదికి చేరుకుంటాడు రోజూ.

లుంగీ కట్టుకుని పరుపు మోసుకెళ్ళి మేడ మీద పారేశాను. కిందికి దిగి వచ్చి దానిమ్మపండు ఒకటి తీసుకొని గదికి తాళం వేసి పైకి పోయి పక్క పరుచుకొని కూచున్నాను. హనుమంత రావు వెన్నెట్లో కూచుని రావిచెట్టు మీదుగా చందమామను చూస్తున్నాడు యిందాకటి నుంచీ నాకేసన్నా చూడకుండా.

నేను కూడా ఏమీ మాట్లాడకుండా దానిమ్మ పండు పగల గొట్టి గింజలు నోట్లో వేసుకొని చప్పరించ సాగాను. మెకలా చప్పుడౌతూ పెద్దగా శబ్దం చేస్తూ ఉన్నాను వాటితో. అయినా యిటు తిరిగన్నా చూళ్ళేదు హనుమంతరావు. లేచి వాడి దగ్గరగా పోయి కూర్చున్నాను. గింజలు ఎగరేసి ఒక్కొక్కటి నోట్లో వేసుకొంటూ "హను మంతాయ్—నిజంగా భూమిమీద యింతకన్నా రుచికరమైన వస్తువుండేదంటావు నువ్వడిగితే. నీకు భగవంతుడు ఏదో శాపం యిచ్చి వుంటాడు.


గభుక్కుని రెండు భుజాలు పట్టుకొని ఊపాడు హనుమంతరావు. అదిరిపడి అతని కళ్ళల్లోకి చూశాను — ఎర్రగా పులికళ్ళలాగా నన్ను మింగేసేటట్టు చూస్తూ ఉన్నయ్. నాకు భయం వేసింది. పండు పక్కనే పెట్టి అమాయ కంగా చూశాను. హనుమంతరావుకళ్ళల్లో మార్పు కనిపించింది. భుజాలను ట్టా కరుసుకు పోయిన చేతులు వదులయ్యాయి. జాలిగా మొహం పెట్టాడు "ఒరేయ్—నన్ను నిజంగా బాధ పెట్టకు. యిష్టమయితే నీ యిష్టం వచ్చినట్లు చెయ్యి. నేను బాధలకేమీ కొత్తవాణ్ణి కాను. కాని నామీద నీ మాత్రం అభిమానమున్నా యీ దానిమ్మ పళ్ళు చూపించి నా ప్రాణాలు తోడకు. ఇన్నాళ్ళ బట్టి నా ప్రవర్తన చూసి నన్నో పిచ్చివాడికింద లెక్కకట్టి ఉంటావు నువ్వు. భగవంతుడు నాకేదో శాపం ఇచ్చాడన్నావు నీవు. నిజమే—దేవుడు నన్ను నిజంగానే శపించాడు. ఆ శాపమేదో చెప్తాను విను—"

భుజాలమీదించి చేతులు తీసేసి మళ్ళీ నిశ్చలంగా కూర్చుని, రావిచెట్టు మీదించి ఏదోలోకం లోకి చూడసాగాడు.

నేను నిర్విణ్ణుణ్ణి అయ్యాను. దీని వెనకాల ఏదో గొడవవుందని ఎప్పుడూ అనుకోలేదు. వెర్రి వాడిలాగా అలాగే గుడ్లప్పగించి చూస్తూ కూర్చు న్నాను.

రావిచెట్టు నీడ మీదపడి హనుమంతరావు కనిపించడం లేదు. మాటలు మాత్రం వినిపించ సాగాయి.

నా చిన్ననాటి రోజులన్నీ గమ్మత్తుగా గడిచాయి. మాయింటి చుట్టుపట్ల నా యీడు పిల్లలు



దుత్తా దుర్గాప్రసాద్

లేవరూ ఉండేవారుకాదు. మా బజారు దాటి ఎక్కడైనా వెళ్తే మా నాన్న వూరుకొనే వాడు కాదు. అందువల్ల నాకు మా అక్కయ్యకంటే స్నేహితులెవరూ లేరు. ఏ ఆట ఆడినా ఆమె తోటే ఆడవలసి వచ్చేది. కాని ఆమెకూ నాకు నాలుగేళ్ళ తేడా వుండేది. నా కప్పుడు ఏనిమిదో ఏడు. అక్కయ్య బడికిపోయేది. నేను చదువు యింకా మొదలెట్టలేదు. అక్కయ్య ఇంట్లో లేనప్పుడు నా కొక్కడికీ యేమీ తోచేది కాదు. అందుకని ఒకరోజున నేనూ వెంట పడ్డాను, బడికొస్తానని. అమ్మ సరేనని తోడు చేసిపంపింది.

బడి మా ఇంటికి ఫర్లాంగు దూరంలోఉంది. వీధి మలుపు తిరిగాక పెద్ద ఖాళీస్థలమూ, అందు లో ఒక పెంకుటిల్లు కనిపిస్తాయి. అదే బడి. పంచలో ఓ ఇరవై మంది పిల్లలు కూచుని కాకి గోల చేస్తూ ఉన్నారు. ఎదురుగ్గా ఓ పాత కుర్చీ మీద పంతులుకూర్చునిఉన్నాడు. అక్కయ్య ఆయనకి నమస్కారము చేసింది. ఆయన తల ఊపి తన ధోరణిలో పడిమళ్ళీ యిటు చూసి "యీ అబ్బాయి ఎవరు" అన్నాడు. "మా తమ్ముడండి" అంది అక్కయ్య. పంతులు నన్ను చూసి నవ్వి నాచేతిలో పలక తీసుకొని 'నీకు ఏమి వచ్చోయ్' అన్నాడు. నేను గుడ్లు మిటక రించి చూడసాగాను. అక్కయ్యే అందుకొని "యింకా ఓనమాలు కూడా రావండి" అంది. పంతులు నవ్వి "అంతేనా" అని పలకమీద ఓం నమః అని రాసిచ్చి కూచుని దిద్దమన్నాడు. నేను పలక పుచ్చుకొని అక్కయ్య పక్కనే కూర్చున్నాను. కాసేపు దిద్దగానే విసుగెత్తింది. పిల్లల మొహాలు చూస్తూ కూర్చున్నాను. యిదంతా ఒక కొత్త ప్రపంచంలాగుంది నాకు. యింతమంది పిల్లల్ని ఎప్పుడూ చూడలేదునేను. నా పక్కనే ఓ కుర్రాడు కూర్చుని ఉన్నాడు. పెద్ద యిత్తడి పళ్ళెం నిండా యిసక పోసిఉంది. దానిమీద అక్షరాలు రాసిఉన్నయ్. వేలితో వాటి మీదే దిద్దుతూ ఉన్నాడు. మధ్యమధ్య అక్షరాలు రూపం లేకుండాపోతూ ఉన్నాయ్. అక్కయ్యని బతిమాలి మళ్ళీ రాయించు కొంటు న్నాడు. నేను అలాగే అతని మొహం కేసి చూస్తూ ఉన్నాను.

గంట కొట్టారు. అంతాలేచి తలోదారి పరుగెట్టసాగారు. పోయేటప్పుడు మాత్రం పంతులు దగ్గరికి పోయి 'నమస్కారమండీ' అని అరచి పరిగెడుతున్నారు. అక్కయ్య కూడా నమస్కారమంది. పంతులు తల వూపాడు. అక్కయ్య నన్నూ నమస్కారం చేయమంది. నేను చేయ లేదు. పంతులు నాకేసి చూసి గుడ్లు ఉరుముతూ "నమస్కారమనవోయ్" అన్నాడు.

నేను అలాగే నుంచున్నాను.

"అంటావా? రెండు తగలాలా?"

నేను గుడ్లు మిటకరించి అలాగే చూస్తూ ఉన్నాను. పంతులు వెనక్కి తిరిగి బెత్తం తీసాడు. నేను కెవ్వున ఏడుపులంకించుకొన్నాను. అక్కయ్య కూడా ఏడుస్తూ "పంతులు గారూ! అబ్బాయి నమస్కారం కూడా నేనే చేస్తానండీ—వాణ్ణి ఏమీ అనకండి" అంది జాలిగా. పంతులుగుడ్లెర్ర జేసి బెత్తం తీసుకొనిఅక్కయ్య వీపుమీదరెప్పున కొట్టాడు. అక్కయ్య కళ్ళనిండా నీళ్ళు తిరిగి నయ్. నాకు పళ్ళ మండి "పోరి దయ్యపోడేడు" అని అరచి పలక అక్కడేపారేసి బయటికి పరుగెత్తి ఎక్కడా ఆగకుండా యిల్లు చేరుకున్నాను. అంతే—ఆ దెబ్బతో మరి ఆరు నెల్లదాకా బడికి పోలేదు నేను.

ఆ తర్వాత ఒకరోజున మా నాన్న నాకు కొత్త గుడ్డలు వేయించి, కొత్త పలకా, బలపం చేతి కిచ్చి, చేత్తో ఓ సంచీ పట్టుకొని బడికి పదరా అన్నాడు. నేను మెదలకుండా వెళ్ళాను. అక్కయ్య కూడా వెంట వుంది.

బళ్ళో పిల్లలందరికి సెనగ పప్పు, బెల్లం పంచి పెట్టాడు నాన్న. పంతులు కేసి భయం భయంగా చూశాను నేను. కాని ఆయన నవ్వుతూ నన్ను రెండు చేతులతోటీ దగ్గరకు తీసు కొని వీపు తట్టాడు. సిగ్గుతో కుదించుకు పోయాను. మధ్యాహ్నం అందరితో పాటు నేనూ నమస్కారం చేశాను. నవ్వుతూ మరో మారు వీపు తట్టాడు పంతులు.

ఆ తరువాత నా చదువు జోరుగా సాగింది. పంతులంటే భయం పోయి గౌరవం పుట్టుకు రాసాగింది. యిది యిలా ఉండగా అక్కయ్య నాలు గేళ్ళ తరువాత ఒకనాడు పోయింయింట్లో మూల కూచుంది. యిల్లంతా ఆడవాళ్ళు చేరి గోలచేస్తు న్నారు. నేనొక్కణ్ణే బడికిపోయానారోజున. ఆరోజే కాదు. ఆ తర్వాత మరి బడికి రాలేదు అక్కయ్య.

ఇక్కడ పంతులు విషయం చెప్పాలి కొంత యిదంతా నీకు తొమ్మిదేళ్ళ కుర్రాడిలాచెప్పటం లేదు నేను. ఆ తర్వాత జరిగినవి, నేను తెలుసు కొన్నవి కలిసి యివ్వాళ పెద్దవాడిగా చెప్తున్నాను నేను. అందువల్ల 'అంత చిన్నవయ స్సులో నీకీ గొడవలన్నీ ఎలా తెలిశాయీ' అనే సందేహం రానక్కర్లేదు నీకు.

పంతుల్ని నేను పంతులు అంటూంటే అక్కయ్య

న్ని తక్కువచేసి మాట్లాడుతున్నా ననుకోవద్దు. మా వూళ్ళో ఆయన్ని అంతా అలాగే అంటారు. 'పంతులుగారు' అనేవాళ్ళు అరుదు. బహుశా అది అప్యాయత కొద్దీ అలవాటయిందనుకుంటాను.

పంతులు స్వగ్రామం నెల్లూరు జిల్లాలో ఎక్కడో వుంది. ఆయన మావూరొచ్చి పదేండ్లయింది, నేను బళ్ళోచేరేనాటికి. అప్పటికి ఆయనకు నలభై అయిదేండ్లు పైగా ఉంటాయి. మొదటి భార్య చచ్చిపోతే రెండోపెళ్ళి చేసుకున్నాడు. అప్పటికి మొదటి భార్య కొడుకు ఏదో ఉద్యోగం చేస్తూ వున్నాడు. ఆ కొడుకు తండ్రికి ఎదురు తిరిగి సంబంధాలు తెంపేసుకుని, ఎటో పోయాడు. ఆ రెండో భార్య అన్నాళ్లు కాపురం చేసి, యింట్లో నగా, నట్రా మూటకట్టుకుని ఒక అర్ధరాత్రి ఎటో వెళ్ళిపోయింది. దాంతో పంతులు ఆవూర్లో మొహమెత్తుకు తిరుగలేక, నాలుగెకరాల పొలం వుంటే ఎవరికో కౌలుకిచ్చి మా వూరు చేరుకున్నాడు. మా వీధి మలుపులోనే ఓ యిల్లు అద్దెకు తీసుకుని అందులో వీధిబడి ఒకటి పెట్టాడు. పాతికా, ముప్పయిమందిదాకా వుంటారు ఎప్పుడూ ఆ బళ్ళో. ఓనమాలు దగ్గరనుండి థర్డు ఫారంవరకు చెప్తాడు పంతులు. ఆ రోజుల్లో నేరుగా థర్డుఫారంలోకూడా చేర్చుకునేవాళ్ళు హైస్కూళ్ళలో.

ఆ తర్వాత పంతులు కొడుకుతో సంబంధాలు బాగుచేసుకుందామని ఎంత ప్రయత్నించినా కొడుకు మాత్రం విదిలించుకుపోయేవాడుట. ఆ కుర్రాడు ఎక్కడో పెళ్ళిచేసుకున్నాడు. యిద్దరు పిల్లలుట. ఆ పిల్లలంటే ప్రాణం మా పంతులుకి. అప్పుడప్పుడు వెళ్ళి రెండురోజులుండి వస్తూ వుంటాడక్కడ.

పంతులు ఒక్కోసారి శాంతమూర్తిలా వుండేవాడు. ఒక్కోసారి మండిపడుతూ వుండేవాడు. అందువల్ల ఒకనాడాయన భుజాలమీద ఎక్కుతే పిల్లలే మర్నాడు చచ్చేటట్లు దెబ్బలు తినేవాళ్ళు. అయితే, వెంటనే వాళ్ళను మంచిచేసుకునేవాడు పంతులు. అందువల్ల పిల్లలకు ఆయనంటే భయమూ, అభిమానమూ రెండూ వుండేవి. ముఖ్యంగా నాకూ, ఆయనకూ మధ్య సంబంధం విచిత్రంగా ఉండేది. బహుశా నేను పొగరుబోతు నని కాబోలు, నన్నెప్పుడూ నెమ్మదిగా చెండిసే వాడు. యిదిలా వుండగా ఒకనాడు యింకో సంఘటన జరిగింది.

ఆయన రోజూ పొద్దున్నా, సాయంత్రం బావి దగ్గరకు పోయి అరవై బిందెల నీళ్ళు నెత్తిన పోసుకునేవాడు. అంతేకాకుండా బావిదగ్గరకు వచ్చే వాళ్ళకు ఎంతోమందికి నీళ్ళుతోడి యిచ్చేవాడు. బావి పిట్టగోడమీద ఒకకాలూ, అడ్డంగావేసివున్న దూలం మీద యింకోకాలు వేసి, రోజుకు ఎంత లేదన్నా నాలుగొందల బిందెలనీళ్ళు తోడేవాడు.

ఒక సాయంత్రం ఆయన నీళ్ళు తోడుతుంటే నేను పళ్లెంలోంచి పోయే నీటినిచెట్లకిమళ్ళిస్తున్నా ఇంతలో ఏమయిందో ఏమో, "ఢాం" అన్న శబ్దం అయింది. ఉలిక్కిపడి అటు చూసేసరికి పంతులు కనుపించలేదు. గభాలున పరుగెత్తి లోపలికి చూశాను. నీళ్ళలో కొట్టుకుంటూ ఉన్నాడు. కేకలు పెట్టినా వినేందుకు చుట్టుప్రక్కల ఎవ్వరూ లేరు. నీళ్ళు తోడేతాడు దూలంమీద పడి వుంది. గభాలున దానిని బావిలోనికి జారవేశాను. నీళ్ళల్లోకి పోయింది. కాసేపటికి బరువు తగిలింది. అయితే, ఆ బరువుకు నేనుకూడా లోపలకుపోయే టట్లు ఉన్నాను. అంతా అయోమయంగా ఉంది నాకు. పళ్లెం ప్రక్కనేవున్న కొబ్బరిచెట్టు కనుపించింది నాకు. తాడు చేత్తోపట్టుకుని చెట్టు చుట్టూ మూడుసార్లు తిరిగాను. తాడు అయిపోయింది. ముడివేద్దామంటే మిగులలేదు. పంతులుకి ఈతరాదు. తాడుజారితే ఆయన అంతు దొరకదు. ఏంచేయడానికీతోచక, అలాగే పట్టుకుని కేకలు పెట్టసాగాను. దూరాన్నుంచి ఎవరో పరుగెత్తుకుని వస్తున్నారు. అయితే, వాళ్ళు వచ్చే లోగానే పంతులు నెమ్మదిగా పైకెక్కి వచ్చాడు. తాడు చెట్టుకు చుట్టడంవల్ల ఏమంత భారం అనిపించలేదు నాకు. అందువల్ల ఆయన పైకెక్కుతున్న సంగతే తెలియలేదు. పిట్టగోడమీదనుండి పళ్లెంమీద బోర్లా పడ్డాడు. జనం ఆయన్ని మోసుకెళ్ళి చాపమీద పడుకోబెట్టి నానా హడావిడి చేయసాగారు. కాసేపటికి తేరుకుని నెమ్మదిగా కళ్ళు తెరిచాడు. నేను ప్రక్కనే వున్నాను. అమాంతం నన్ను కావిలించుకుని, భోరున ఏడిచాడాయన, అంతమందిలోనూ.

ఆనాటినుండి ఆయన యింటి మనిషి నయిపోయాను నేను. యింట్లో ఏం చేసుకున్నా నాకు పెట్టందే తినేవాడు కాదు. నేను తోడుంటేకానీ బయటి కెక్కడికీ కదిలేవాడు కాదు.

యింట్లో పనికి 'రంగ'డని ఒక యానాదుల కుర్రవాడుండేవాడు. అంట్లుతోమడం, యిళ్లు వూడ్చడం, సాయంత్రంపూట వేణ్ణీళ్లు కాయటం వాడి పని. రెండుపూటలా పన్నీటిస్నానం కాక రాత్రి ఎనిమిదింటికి వేడినీళ్ల స్నానంచేసే వాడాయన. నాకు వింతగా వుండేది యిన్నిసార్లు స్నానం ఎందుకా అని.

రంగడిదికూడా నెల్లూరు వైపేనట. వాడూ, వాళ్లమ్మా మావూరొచ్చి అక్కడే ఉండిపోయారు రెండేళ్ళబట్టీ. వాళ్లమ్మ ఎక్కడెక్కడో పని చేసుకుంటూ ఉండేది. వీడికి పదేళ్ళ వయసుంటుంది. మనిషి అదోరకంగా వెర్రివాడిలా ఉండేవాడు. ఏవిషయమూ పదిసార్లు చెప్తేగాని వంటబట్టేదికాదు. అయితే తనపని తాను యింకోళ్ళు చెప్పకపోయినా చేసుకుపోయేవాడు. పంతులు వాడికి ఒకపూట అన్నంపెట్టి నెలకి రెండురూపాయలు జీతం యిచ్చేవాడు. రోజంతా అక్కడే ఉండేవాడు రంగడు. పంతులుకి వాడంటే ఎంతోజాలి. చాల ప్రేమగా చూసే వాడు. 'వెర్రివాడ'ని పిల్లలు ఎగతాళి చేస్తూ ఉంటే వాళ్లనిగదిమి, వాడికి అణా,బేడా యిస్తూ ఉండేవాడు. పండగ పండగకీ చొక్కానో షరాయో కుట్టించేవాడు. అందువల్ల వాడు పంతులంటే పడి చచ్చేవాడు. ఆయన గంగలో దూకమన్నా దూకడానికి తయారుగా ఉండేవాడు.

నా చదువు మరో మూడేళ్ళు అలా సాగిందక్కడ. ఆతర్వాత మాఅక్కయ్య పెళ్లిఅయింది. మరో నాలుగు నెలలకి మాబావవచ్చి బెజవాడ తీసుకుపోయాడామెని. అక్కయ్య వెళ్ళిపోయాక నాకు యింట్లో వుండ బుద్ధేసేది కాదు. ఎప్పుడూ బళ్ళోనే వుండేవాణ్ణి.

బళ్లో పంతులు తర్వాత నాఆధికారమేసాగేది. పిల్లలంతా నేనంటే జంకుతూ ఉండేవారు. సాయంత్రాలు రోజూ చెట్లకి నీళ్లుపోస్తూ ఉండేవాళ్లము నేనూ రంగడూ కలసి. పంతులు గారి దొడ్లో రెండు కొబ్బరిచెట్లూ, ఒక




## పూవు మీ అదృష్టం చెప్పగలదు

నీ భవిష్యత్తులో ఏమి జరుగబోతున్నదిన్నీ, నీ సరియైన చర్యను గురించిన్నీ నీవు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన నీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, నీవు వ్రాయుతేదీ, వేళ వివరములున్నూ, నీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి నీవు కార్డు వ్రాసిన తేదీ లగాయితు 12 మాసములలోని నీ యొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో నీకు జయము కలుగునో, నీ ఉద్యోగం విషయంలో మంచి చెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము, తీర్థ యాత్రలు. వివాహము, స్త్రీ సుఖము, సంతానము, విధి విక్షేపములు, లాటరీ, అకస్మాత్తు ద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టంగా మాసవారీగా వ్రాసి రు. 1—4—0 లకు మాత్రము. వి. పి. గా పంపగలము. వి. పి.చార్జీలు ప్రత్యేకం. దుష్టగ్రహము లేవయినా వున్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకం వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసును ఇంగ్లీషులో వ్రాయుండి.

Pt. Dev Dutt Shastri, Raj Jyotishi (A. W. 13) Jullunder City.

నారింజచెట్టూ, ఒక దానిమ్మచెట్టూ వుండేవి. నారింజపళ్ళు విరగకాసేవి లావు పుల్లగా ఉండేవి. దానిమ్మచెట్టు యింకా పెరుగుతూ ఉంది. పంతులు మమ్మల్ని యిద్దర్నీ తప్పితే దొడ్లోకి మరెవర్నీ రానిచ్చేవాడుకాదు. ఆయనకి చెట్లంటే తగని అభిమానం. రోజూ నారింజ చెట్టుకెన్ని పిందెలు వేశాయో, దానిమ్మచెట్టుకి ఎన్ని ఆకు లున్నాయో లెక్కపెట్టుకొని సంతోషిస్తూ ఉంటాడు. నారింజపళ్ళు కాచినప్పుడల్లా పూర్తిగా తలా నాలుగూ పంచి మిగిలావి కోడుకు ఎగ్గరకి పట్టుకుపోయేవాడు.

దసరా పండక్కి బావనీ,అక్కయ్యనీ పిల్చుకు రాను అమ్మా, నేనూ బెజవాడ బయలుదేరాము. అమ్మ లడ్లూ, సేనగపిండి ముద్దలూ, రెండు బుట్టలనిండా తయారుచేసింది. బావ స్టేషను దగ్గరికొచ్చాడు.

బెజవాడ అంత బాగా గుర్తులేదు నాకు. స్టేషనునుండి రెండు మైళ్ళపోయాక ఒక బ్రిడ్జి వస్తుంది. దాంతర్వాత ఏదో టర్నింగు తిరిగి రెండు ఫర్లాంగులుపోతే అక్కయ్యవాళ్ళ యిల్లు వస్తుంది. అక్కయ్య మమ్మల్ని చూసి సంతోషంతో గంతులువేసింది. బావ రెండురోజులు సెలవుపెట్టి వూరంతా చూపించాడు. ముఖ్యంగా దుర్గగుడి నచ్చింది నాకు. గుడిమీదినుంచి కిందికి చూస్తుంటే వూరంతా బొమ్మరిల్లులాగు ఎంతో తమాషాగా కనిపించింది. అక్కడే ఉండి పోదామనిపించింది.

ఆ తర్వాత రెండు సినిమాలుకూడా చూశాము. మూడోరోజు బావ డ్యూటీకి బయలుదేరాడు. ఆయన ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటులో బిల్లుకలెక్టరు. చుట్టుపక్కల పల్లెలకి పోయి బిల్లులు వసూలు చేసుకొస్తుంటాడు. అక్కయ్య నన్ను కూడా వెంట తీసుకువెళ్ళమంది బావతో. అంతదూరం సైకిలు తొక్కలేనన్నాడు ఆయన. నేను వస్తానని గొడవచేశాను. 'సరే, రమ్మన్నాడు.

సైకిలు వెనకాల కూచోబెట్టుకొని సిమెంటు రోడ్డుమీద అయిదారు మైళ్ళు తొక్కుతూ పోయారు బావ. దారిపొడుగునా కబుర్లు చెప్తూనే ఉన్నారు. తమాషాగా మాట్లాడేవాడు బావ. గంటలకొద్దీ మాట్లాడినా విసుగెత్తదు. ఆ తర్వాత రోడ్డుకి కుడిపక్కకి తిరిగి నాలుగు ఫర్లాంగులు పోతే ఏదో పల్లెటూరు వచ్చింది. బెజవాడకీ దానికీ ఎంతో తేడా కనిపించింది. వూరంతా వర్షపు నీటితో బురదబురదగా మనుష్యులు నడవడానికి వీల్లేకుండా వుంది.

బావని హోటల్లో కూర్చునిపూళ్ళోకి కబురు చేశారు. ఒక్కొక్కరే వచ్చి డబ్బుకట్టి పోసాగారు. వాళ్ళందరితో కబుర్లలోపడి నాసంగతే మర్చిపోయారాయన. నాకు ఆకలేస్తూ ఉంది. అయినా మెదలకుండా కూర్చున్నాను. యింతలో ఆయనే హోటలాయన్ని పిలిచి నాకు కాఫీ టిఫినూ యివ్వమన్నాడు. పకోడీలు తిని కాఫీ తాగాను.

సాయంత్రం నాలుగింటికి వెనక్కి బయలు దేరాము. "ఎలా ఉందిరా వూరూ?" అన్నాడు. భలే బాగా ఉందన్నాను. బెజవాడ వచ్చాక బజార్లో రెండు పెద్ద దానిమ్మపండ్లు కొన్నాడు. నన్ను తింటావా అని అడిగాడు. వద్దన్నాను. "మీ అక్కయ్యకి యివి ఉంటే అన్నంకూడా అక్కర్లేదు" అన్నాడు నవ్వుతూ. నాకు తెలియదా విషయం. మావూళ్ళో దానిమ్మపండ్లు అంతగా అమ్మరు. అందులోనూ కొనుక్కు తినేవాళ్ళు అరుదు. 'పట్నానికొచ్చాక అలవాటు యింది కాబోలు' అనుకొన్నాను.

ఇంటికొచ్చాక నిజంగానే అక్కయ్య ఎంతో ఆప్యాయంగా తీసుకొంది పళ్ళని. ఒకటి వెంటనే పగలగొట్టి అందరికీ పంచిపెట్టింది. తను రెండోకాయంతా తిన్నది.

ఆ మర్నాడు మళ్ళీ వస్తానన్నాను బావవెంట. కాని ఆయన ఒప్పుకోలేదు. అమ్మ తిట్టింది. అక్కయ్యకూడా మాట్లాడలేదు. నాకు కళ్లంట నీళ్ళు తిరిగినయ్. ఎవ్వరితోనూ మాట్లాడకుండా మూలకిపోయి కూర్చున్నాను.

తెల్లవారి రోజు అమ్మా నేనూ మావూరు బయలుదేరాం. బావ దసరాకి రాను, కుదరదన్నాడు. ఆ యేడాదికి యిక సెలవు లేదట. సంక్రాంతికి వస్తానన్నాడు. అక్కయ్యకూడా బావ లేందే రానంది. అమ్మ ప్రతిమాలింది కాని ప్రయోజనం లేకపోయింది. పండక్కి మమ్మల్నికూడా బెజవాడలోనే ఉండమన్నారు. కా ని ఎ ప్పు డూ లే దు. బావ నాకు షాపులో బొమ్మలు కొంటూ, చాక్లెట్లూ తీసిచ్చాడు. స్టేషనుకొచ్చి రైలెక్కించాడు, సాయంత్రం బండికి.

మావూరొచ్చాక పదిరోజులదాకా మళ్ళీ ఈ లోకంలో పడలేదు నేను. ఎవరేమన్నా బెజవాడే గుర్తొచ్చేది. అక్కయ్య తలంపు కొచ్చేది. అక్కడేనుండి చదువుకుంటే బాగుణ్ణనిపించింది నాకు.

దసరాకి మాస్కూల్లో ఆటల పోటీ పెట్టాము. అందరు పంతుళ్ళలాగు మాపంతులు దసరా మామూళ్ళు వసూలు చేసుకోడు. ఆయనకి అభిమానం ఎక్కువ. యిది ఆయన కెలా వున్నా మాకుమాత్రం కష్టంగా వుండేది. వూళ్ళో పిల్లలంతా కోలాటపు కర్రలూ, పూసపందిరి బొమ్మలూ పట్టుకొని గంతులేస్తూ ఉంటే నేను ఉసూరుమంటూ వుండేవాళ్ళం. అది గమనించి మాకు ఆటలపోటీలు పెడతానన్నారు పంతులు. చెడుగుడూ, ఖోఖోలూ, పరుగు పందాలూ పెట్టాము. ఆ వారమంతా ఎంతో సరదాగా గడిచింది. నాకు చెడుగుడులో ప్రయిజు వచ్చింది.

దసరాపండగ వెళ్ళిన మూడోరోజు పంతులు చలిగావుందని ముసుగుపెట్టుకొని పడుకొన్నారు. ఆ పడుకోవడం—పడుకోవడం మరి నెలరోజుల దాకా లేవలేదు. టైఫాయిడు జ్వరం అది. నేనూ రంగడూ ఎప్పుడూ మంచం కాచుకొనే ఉండేవాళ్ళం. నన్ను అప్పుడప్పుడు దగ్గిర్కి పిల్చుకొంటూ ఉండేవాడు. జ్వరంలో వుండగా ఒకనాడు నన్ను దగ్గరకి పిలిచి "ఒరేయ్ నీకు మంతం నామీద నీకెందుకింత ప్రేమ" అని అడిగాడు. నేను ఏమనాలో తెలియక వూరికినే నవ్వాను. ఆయన నాతల పట్టుకొని చేత్తో నిమిరాడు.

జ్వరం తగ్గాక, పోయినబలం పుంజుకోను మరి రెండునెలలు పట్టిందాయనకి. పిల్లలు చాల వరకు మానేశారు బడి. పదిమందిమి మాత్రం మిగిలాము. అయినా ఆవిషయం అంతగా పట్టించుకోనట్టు వుండేవారు పంతులు. నాకు మాత్రం స్కూలంతా బోసిగా ఉన్నట్టు వుండేది.

అయితే, ఆ తర్వాత మరో రెండునెలల్లో స్కూలు మళ్ళీ బాగుపడింది. ఆయేడాది స్కూల్లో సెకండ్‌ఫారంలో చదివింది మందినీ, థర్డుఫారంలో నన్నూ యింకో యిద్దర్నీ చేరుస్తానని మాటయిచ్చాడు పంతులు. చదువు జోరుగా సాగుతూ ఉంది. అయినా మాతోటని మాత్రం మరిచిపోయేవాళ్ళం కాదు నేనూ రంగా. నారింజచెట్టు యీయేడాది అంతగా కాయలేదు. దానిమ్మచెట్టు మొట్టమొదటి పూతపూసింది. పంతులు ఒక్కొక్కపువ్వూ చూసుకుంటూ మురిసిపోయేవాడు.

ఇలా ఉండగా అక్కయ్య దగ్గిర్నించి ఒక రోజు ఉత్తరం వచ్చింది, 'బావ కనిపించటం లేదు—వెంటనే బయలుదేరి రమ్మని'. అమ్మ వూళ్ళో లేదు. వాళ్ళ తమ్ముడి పెళ్ళికి ఇబ్రహీంపట్నం వెళ్ళింది. అందుచేత నాన్న నన్నూ తీసుకొని బయలుదేరమన్నాడు. తెల్లవారేసరికి మెయిలుబండెక్కి బయలుదేరి బెజవాడ ఆరుగంటలకే చేరుకొన్నాము.

అక్కయ్య, యింట్లో దిగాలుపడి కూర్చొని ఉంది. పెళ్ళయినంతవాళ్ళు వాళ్ళొచ్చి వెళ్తున్నారు...

శ్రీవత్స వారి
సినిడెక్స్
గజ్జి, తామర, పుండ్లు
మొదలగు చర్మవ్యాధులకు
దివ్యౌషధము
శ్రీవత్స కెమికల్స్ & డ్రగ్స్
(ప్రైవేట్) లిమిటెడ్, మద్రాసు-30

న్నారు. నాన్నని చూడగానే 'బావురు' మంది. నాన్న, వీపు నిమురుతూ ''బావురుకోకమ్మా— ఏం చిన్నపిల్లవాడా, ఎక్కడికి పోతాడూ'' అని ధైర్యం చెప్పాడు.

బావ రెండు రోజుల్నించి అవుపించడంలేదట. ఆఫీసుకు కబురుచేస్తే మాకు తెలియదన్నారట. ఒక్కరోజు ఎలాగో వూరుకొందిగాని మర్నాడు ఉండబట్టలేక మాకు టెలిగ్రాం యిచ్చింది.

నాన్న ఆఫీసుకుపోయి కనుక్కొస్తానని బయలు దేరాడు. యింట్లో అక్కయ్యని చూస్తూ ఉంటే నాకు భయంగా వుంది.. అందుకని నేనూ ఆయనవెంట వెళ్ళాను. ఆఫీసులో ఒకాయన నల్లగా పొడుగ్గా ఉన్నాడు. టకటేసి బెత్తెడు వెడల్పాటి బిళ్ళ పెట్టాడు. ఆయనేనట బావ పైనాది అధికారి. బావ రెండురోజుల్నించి ఆఫీసుకే రాలేదట. కలెక్షనుకు పోయి మళ్ళీ కనిపించలేదట. అప్పుడే డబ్బు వసూలుచేసినట్టు కూడా కబురొచ్చిందట.

అయన ఆమాట చెప్తూఉంటే నాన్నసిగ్గుతో కుదించుకుపోయాడు. మెల్లిగా నీళ్ళు నములుతున్నట్టు ''అయితే మావాడు డబ్బుతో ఎటన్నా'' అని అంటూఉండగానే ఆయన అడ్డొచ్చి ''ఛా ఛా నేనామాట అనడంలేదు. అయితే, నాబాధ్యత నెరవేర్చక తప్పదు కనుక రిపోర్టు మాత్రంచేశాను. నిజానికి అప్పుళ్ళో మూడువేల సొమ్మంతా కలిపితే రెండువందల యాభై మూడు రూపాయలు మావాడి దగ్గరున్నట్టు నిజమైనకూడా ఉండదు. అలాంటప్పుడు ఎంత బుద్ధిహీనుడైనా ఎలా పరారీ అవుతాడు?'' అన్నాడు.

నాన్న ముఖంలో కొత్తకళ వచ్చింది. ఉద్యోగి అంతకన్నా అనలేమీ తెలియదన్నాడు. నాన్న పోలీసు స్టేషనుకి బయలుదేరాడు. అక్కడ యిన్స్పెక్టరు అంతా విని ''మాకు నిన్న సాయంకాలమే రిపోర్టు అందింది. డబ్బుతో పరారీ అయివుండడని తెలిసిపోతూనే ఉంది. యింట్లో తగాదాలూ అవీ ఏమైనా జరిగితే ఏమీ అనుకోకుండా చెప్పండి. మాకని తేలిక చేసినట్టు ఉంటుంది'' అన్నాడు. నాన్న అలాంటిదేమీ లేదని చెప్పాడు. యిన్స్పెక్టరు మాట్లాడలేదు. సాయంకాలం వచ్చి కనిపించమన్నాడు.

అక్కడినుండి యింటికిపోయాము. నాన్న ఏమీ మాట్లాడడం లేదు. అక్కయ్యకి మాత్రం రెండుమూడుసార్లు ధైర్యం చెప్పాడు. యింట్లో అన్నం వండలేదు. నాన్న రిక్షామీద వెళ్ళి హోటల్నించి కారియరు తెచ్చాడు.


సాయంకాలం స్టేషనుకుపోయాము మళ్ళీ. యిన్స్పెక్టరు మమ్మల్ని చూసి నవ్వుతూ అన్నాడు: 'కాదా బాబుగారూ దొరికిస్తానండీ! మీవాడి సైకిలు దొరికింది రోడ్డు పక్కన. ఏమైనా మేం డబ్బుకోసం దొంగతనం ఏమైనా జరిగిందేమో అని కొన్నాము. కాని యీ బెజవాడలో దొంగతనాలకు బయలుదేరిన వాడెవ్వడూ సైకిలు తూకికే అక్కడ పారేసేయడు. మీవాడ ఎవరి కైనా కోపం ఉందేమోనని కనుక్కుంటేచెడ్డగా అతను అందరికీ తలలో నాలికలాగా ఉంటాడుట. ఎవ్వరూ చెప్పడంలేదు. నామటుకు నాకు నో అనుమానం వుంది. అయినా నేనో నిర్ణయానికి రాలేదు. మీరు రేపొకసారి వచ్చి కనిపించండి''.

నాన్నకి ఏమీ అంతుపట్టినట్టు లేదు. వెదలకుండా తలవంచుకొని మెట్లు దిగాడు. రాత్రి పదిగంటలదాకా రిక్షాలమీద తిరిగాము. ప్రతి సినిమాహాలు దగ్గరకీ పోయాము. నాకు తెలుసు నాన్న అవని ఎందుకు చేస్తున్నదీ. అంతే నామటుకు నాకు నవ్వొచ్చింది. బావ మూడు రోజుల్నించీ యింటికి రాకుండా సినిమాలు చూస్తూ ఉంటాడా!

అక్కయ్య యీరెండు రోజులనించీ అన్నం ముట్టుకోడంలేదు. నాన్నే రెండుమార్లు కాఫీ కాచియిచ్చాడు. ఆరోజు బలవంతం మీద తాగింది. ఇంట్లో దానిమ్మనిండు పగంముక్క అలమారలో పడిఉంది. విత్తనాలు వాడిపోయి నల్లగా తయారవుతూ ఉన్నయ్.

మర్నాడు ఆరుగంటలకే నిద్రలేచాము. కాఫీ తాగి స్టేషనుకి పోదామనుకొన్నాము. నాన్న అభిప్రాయం—నాకు బెజవాడంతా క్షుణ్ణంగా తెలుసునని. అందువల్ల నన్ను వదలడంలేదు. నేను చెప్పుల్తో పళ్ళు తోముకోపోగాను,వాకిట్లో నిలబడి. దూరాన్నించి ఒక పోలీసు వస్తున్నాడు. మాయింటికేనా అని అనుమానం వేసింది. అతను నిజంగానే మావాకిట్లో కొచ్చి 'శ్రీనివాసరావుగారి యిల్లు యిదేనా?' అని అడిగాడు. అవునని చెప్పి నేను లోపలికి పరుగెత్తి నాన్నకి చెప్పాను. ఆయన లేచి బయటికొచ్చి 'ఏంబాబూ! ఎక్కడన్నా కనిపించాడా'' అని ఆదుర్దాగా అడిగాడు. పోలీసు ''నాకు తెలియదుగాని మిమ్మల్ని యిన్స్పెక్టరుగారు వెంటనే రమ్మన్నారు'' అన్నాడు. నాన్న చొక్కా వేసుకొచ్చాడు. నేనుకూడా మొహం మీద కాసిని నీళ్ళు చల్లుకొని చొక్కాతొడుక్కొని బయలుదేరాను.

వాకిట్లోనే ఎదురయ్యాడు యిన్స్పెక్టరు. ఏమీ మాట్లాడలేదు. జీపెక్కి కూర్చుని మమ్మల్నికూడా ఎక్కమని సైగచేశాడు. మేము ఎక్కి వెనకాల కూర్చున్నాము. జీపు నేరుగా హాస్పిటలుకి పోయింది. జీపు దిగి గబగబా నడవ సాగాడు యిన్స్పెక్టరు. మేమూ వెంట పరిగెత్తు



తున్నాము. మెల్లిమెల్లగానే వాకిట్లో నన్ను ఆగి పొమ్మన్నాడు. నేను ఆశ్చర్యంతో అలాగే నిలబడి పోయాను. వాళ్ళు లోపలికి పోయారు. నాకేమీ తోచలేదు. కిటికీకి అద్దాలున్నాయిగాని అందు లోంచి ఏమీ అగుపించడం లేదు. మాటలు మాత్రం వినిపిస్తున్నాయి. ఇంతలో అంగుళం వెడల్పున ఒక కన్నం కనిపించింది అద్దంలో. అందులోంచి లోపలికి చూశాను.


దీపంకాంతిలో మెరిసిపోతోంది గదంతా. మధ్యలో పెద్ద టేబులు ఉంది. నాన్నా, ఇన్‌స్పెక్టరూ, మరో ఇద్దరూ దానిచుట్టూ నిలబడి వున్నారు. బల్లమీద ఎవరో పడుకొని ఉన్నారు. మనిషినిండా గళ్ళగళ్ళ దుప్పటి కప్పివుంది. ఇన్‌స్పెక్టరు దుప్పటి ఎత్తాడు, దానికింద బావ తల కనిపించింది. జుట్టంతా చింపిరిచింపిరిగా పడివుంది. గుడ్డ కప్పేశాడు ఇన్‌స్పెక్టరు. నాన్న గుప్పెడి బిగించి నుదుటిమీద గట్టిగా కొట్టుకొని గోడమీదకి వాలిపోయాడు. ఇన్‌స్పెక్టరు ఆయన నడుం పట్టుకొని మెల్లిగా నడిపించుకొచ్చాడు వాకిట్లోకి.

‘‘నేనుకొన్నదంతా తలకిందులయింది. చేతికి గడియారం కూడా కనిపించడం లేదు. ఇది ఎవరో బండవెధవలు చేసిన పని'' అన్నాడు.

నాన్న మాట్లాడకుండా మెట్లు దిగాడు. చెట్టు కింద ఒకరిక్షా ఉంటే నిశ్శబ్దంగాపోయి అందులో


మా హృదయపూర్వక నూతన సంక్రాంతి అభినందనలు

తిథివారనక్షత్రవర్జ్యములు, గంటలతో గుణించబడి, ప్రసిద్ధి చెందిన 1961 సం॥ "శ్రీరామా" ఆఫీసు క్యాలెండరు విక్రయమునకు సిద్ధముగా నున్నది. ఆలసించిన ఆశాభంగము. వెంటనే ఆర్డర్లు పంపండి.




వివరములకు: శ్రీరామా ప్రింటింగువర్క్సు, సాహుకారుపేట, మద్రాసు —1.


కూర్చున్నాడు. నేను కూడా ఎక్కాను. దారి నేనే చెప్పాను.

అక్కయ్యని చూడగానే నాన్న బావురుమని ఏడ్చాడు. అక్కయ్య హడలిపోయి అయిదు నిముషాలపాటు అలాగే చూస్తూ నిలబడింది. ఆతర్వాత నేలమీదపడి దొర్లిదొర్లి యేడిచింది.

బావ తోటిఉద్యోగుల మధ్య మంచి పేరే ఉన్నట్టుంది. అంతా హాస్పిటలు దగ్గిర చేరారు. పోస్టుమార్టమ్ అయ్యాక సాయంత్రం నాలుగింటికి అప్పగించారు శవాన్ని. ఎక్కణ్ణించో ఒక లారీ సంపాయించుకొచ్చి ఇచ్చారు ఉద్యోగులు. ఇల్లు ఖాళీచేసి రాత్రి ఎనిమిదింటికి బయలుదేరాము లారీలో. మావూరు చేరేసరికి పన్నెండయింది.

ఇంటిముందు లారీ ఆగడంచూసి నలుగు రైదుగురు చేరారక్కడ. అసలు విషయం తెలుసుకొని తెల్లపోయారు. అరగంటలో వూరంతా పొక్కిపోయింది. అమ్మకి టెలిగ్రాము ఇచ్చాము మొయిలుకి రమ్మని.

మర్నాడు ఎనిమిదింటికి దహనం జరిగింది. బావకి సొంత మనుషులెవరూ లేరు. మావూరికి మూడుమైళ్ళల్లోనే వాళ్ళవూరు. కబురు పెట్టగానే వాళ్ళ అమ్మా, అమ్మమ్మ, ఇంకో నలుగురూ వచ్చారు. వాళ్ళ దాయాదుల మనిషి ఒకాయన కొరివిపెట్టాడు. శ్మశానానికి పదిమందిమి మాత్రం వెళ్ళాము. ఎండుకట్టెలు రగులుకోడానికి ఎంతసేపో పట్టలేదు.

శ్మశానం చిన్నప్పటినుండీ నాకు పరిచయమైనదే. రైలుపట్టాల అవతల ఫర్లాంగు దూరంలో పెద్ద నేరేడు చెట్టువుంది. మెత్తని ముగ్గులాంటి ఇసుకమీద తరతరాల నాటి ఆమహావృక్షం భయంకరంగా నిలబడి వుంటుంది. నాకళ్ళముందే ఆచెట్టుకింద మాపెద్దమ్మా, మా తమ్ముడూ భస్మీపటలం చేయబడ్డారు ఒకనాడు. ఇవ్వాళ మాబావకూడా వాళ్ళతో కలిసిపోతున్నాడు. అగ్నిదేవుడు వెయ్యినాలుకలతో జీర్ణం చేసుకొంటున్నాడు బావని. చెట్టుమీద కాకుల గుంపు గోల చేస్తూవుంది. పాలిపోయిన మాముఖాల మీద కళా కాంతీ లేదు. అరవైయేళ్ళ ఒక ముసలాయన వేదాంతం మాట్లాడుతున్నాడు పక్కాయనతో. నాన్న మవునంగా నిలబడి చూస్తూ ఉన్నాడు.

ఎప్పుడూ కళకళలాడుతూ వుండే మాయిల్లు ఆరోజున దొంగలు పడిన కొంపలాగా వుంది. ఇంటినిండా మనుషులే. అంతా మాట్లాడే వాళ్ళే. కాని ఇంటి మనుషులు మాత్రం జీవచ్ఛవాలు. అక్కయ్య ఏడవడం మానేసింది. మాట్లాడడం కూడా లేదు. వెర్రిచూపులు చూడ సాగింది. ఆవిణ్ణి చూస్తే ఈమె మాఅక్కయ్య కాదేమో ననిపించింది నాకు. ఆమె దగ్గరికి పోయి వోదార్చే ధైర్యం కూడా లేకపోయింది యెవ్వరికీ.

వారం రోజుల్లో సంక్రాంతి పండుగవచ్చింది. ఆపండక్కి బావ మాయింటికొస్తానని చెప్పింది. నిశ్శబ్దంగా గుండెల్లో తూట్లుపొడిచి పోయింది సంక్రాంతి.

కనుమనాడు అర్ధరాత్రి పెద్దకేకలు వినిపించాయి. గభుక్కున లేచి పరుగెత్తాను. దొడ్లో దూలానికి తాడు వేలాడేసి ఉంది. అక్కయ్య అమ్మఒడిలో పడుకొని ఉంది. అమ్మ గుండెలు పగిలేలా యేడుస్తూ ఉంది. నాన్న అమ్మని తిట్టి అక్కయ్యతో అంటున్నారు. ‘‘తల్లీ ఒంటరిదానివి కావు. ఆబిడ్డకోసమైనా జీవించు''

నాకు అర్థమయింది. సంతోషమూ, బాధా రెండూ ఒకేసారి పుట్టుకొచ్చాయి.

అక్కయ్యకి మూడో నెలట. శిథిలమైపోయిన ఆమె జీవితానికి కాస్త ఆసరా దొరికినట్టయింది. నిజానికి ఇంకో విషయం కూడా వుంది. బావ వాళ్ళకి కాసీ ఆస్తికూడా లేదు. కాని వాళ్ళ అమ్మమ్మకి పదారెకరాల పొలం వుంది. అది మాబావకే రావాలి నిజానికి. ముసలామె మాబావని పెంచి పెద్దచేసింది. కాని బావలేనప్పుడు ఆ ఆస్తి ఆమె మా అక్కయ్య కిస్తుందను కోవడం తెలివితక్కువే. ఇద్దరు ముగ్గురు తమ్ముళ్ళున్నారు ఆమెకి. మాఅక్కయ్యంటే అంత ఇష్టం ఉన్నట్టు కనిపించదు ముసలామెకి. కాని అక్కయ్య కడుపుతోవుందని తెలియగానే పరుగెత్తుకొంటూ వచ్చింది. ‘‘నాసీనుగాడు నన్ను అన్యాయం చేసి పోలేదేవ్—నాబాబు నాకు కనబడుతాడేవ్'' అంటూ రాగాలు పెట్టింది.

బావపోయాక పదిరోజులకి పంతులు వచ్చాడు పలుకరించిపోదామని. అక్కయ్య ముఖంకేసి అలా పిచ్చివాడిలాగా చూస్తూ నిలబడ్డాడు. నాకు తెలుసు ఆయనకి వోదార్చే శక్తిలేదని. విచారంలో ఉన్నవాళ్ళని వోదార్చను బోలెడంత లౌకికం తెలియాలి మనిషికి. సూటిగా మాట్లాడేవాళ్ళు పనికిరారు.

అయిందేదో అయింది—ఇహ నన్ను బడికొచ్చి చదువుకోమన్నాడు. పరీక్షలు ఇంకా, నాలుగు నెలలే ఉన్నయ్. మర్నాడు బడికి పోయాను. మళ్ళీ మా స్నేహితులూ, తోటా, రంగడూ, వీళ్ళందర్నీ చూస్తుంటే కాస్త హుషారు కలిగింది నాకు. నెమ్మదిగా చదువులో పడ్డాను. పరీక్షలకి కూర్చునే పిల్లలందర్నీ పట్టుపట్టి చదివిస్తున్నాడు పంతులు.

అయితే మాతోట వ్యవహారం మాత్రం మరిచిపోలేదు. దానిమ్మపూలు పిందెలుగా మారాయి. ఒక్కొక్కటి నిమ్మకాయంతే చూడ్డానికి తమాషాగా ఉన్నయ్.

అక్కయ్య ఎదురింటి పంతులమ్మ దగ్గర హిందీ నేర్చుకోసాగింది. రెన్నెళ్ళు నేర్చుకొని ఎందుకో మానేసింది. ఏవిషయమూ అంతగా పట్టించుకొనేది కాదు. వూరికే కూచుని ఏదో ఆలోచిస్తూ ఉండేది. నేను అప్పుడప్పుడు వెళ్ళి ఉడికిస్తూ వుండేవాణ్ణి. అమ్మతో, అక్కయ్యకి అబ్బాయే పుడతాడని వాదించే వాణ్ణి. అమ్మ నవ్వుతూ ‘‘ఏం!అమ్మాయెందుకు కాకూడదూ'' అనేది. నేను బల్లగుద్దినట్టు 'అబ్బాయే' అనే

వాణ్ణి. అక్కయ్య సన్నగా నవ్వి నవ్వనట్టు నవ్వేది. ఆ ఆసరా చూసుకొని "నువ్వే చెప్పక్కయ్య ఏం తిన్నా అనేవాణ్ణి" నువ్వుచెప్తే నిజం అవుతుం దిరా" అనేది. నేను పొంగిపోయేవాణ్ణి.

క్రమంగా అక్కయ్య యెడల నాకు చిన్నప్పటి చనువు పోతూపోయింది. ఆమెని చూస్తూ వుంటే ఎందుకో వినలేని గౌరవం పుట్టుకొచ్చేది. కాళ్ళమీదపడి మొక్కాలని పించేది నాకు. ఆమె కూడా ఎవ్వరితోనూ ఎక్కువగా మాట్లాడదు. పిలిస్తేగాని పలకదు. ఈ మనుష్యుల్ని దాటి ఒకమెట్టు పైకిపోయిందా అనిపించేది నాకు.

మరి కొన్నాళ్ళకి పంతులుగారి దానిమ్మ చెట్టుకి రెండుకాయలు బత్తాయిలంతేసి తయారయినై. రంగుకూడా నారింజ్రగా తిరిగినయ్. పంతులు రోజూ వాటిని చూసుకొంటూండేవాడు. తను, కొడుకు దగ్గరికి పోయేటప్పుడు అవిపట్టు కెళ్లి యిద్దరు పిల్లలకీ చెరొకటీ యిస్తాడట. యిది సీతకీ, యిది సుబ్బిగాడికీ అని చెప్పుకొనే వాడు చిన్నపిల్లడిలాగు. నాకు నవ్వొచ్చేది. రెండు పళ్లకీ గుడ్డలు చుట్టి ఎవ్వరికీ కనపడకుండా చేశాడు. నాకు ఆయన ప్రవర్తన చూసి రాను రాను యీర్ష్య పుట్టుకొచ్చేది, ఎదురుగ్గా చిన్నప్పటి నుండీ పెంచి కాపాడిన వాళ్లం నేనూ రంగడూ అండగా మాట వరసకైనా మాకిస్తానని అనడేమా అని.

ఉన్నట్టుండి ఒకనాడు ఏదో స్ఫురించింది. బెజవాడలో, బావతో పల్లెటూరికెళ్లి తిరిగొచ్చే టప్పుడుఆయన చెప్పిన మాటలు గుర్తుకొచ్చాయి 'మీ అక్కయ్యకి దానిమ్మ పళ్ళంటే ఇష్టం కూడా అక్కర్లేదురా' అన్నాడాయన. అక్కయ్య ఆపళ్లని ఎంతో ఆప్యాయంగా తిన్నదానాడు. అప్పుడేకాదు, నేను రెండోసారి వెళ్ళినప్పుడు కూడా అలమరలో వాడిపోయిన దానిమ్మపండు కనిపించింది. అక్కయ్యకి దానిమ్మపళ్ళంటే ఎంత మోజు! బావ పోయాక ఆమె నాటి మొహం కూడా చూడలేదు.

పైగా లేవలేని మనిషి. లోపల ఎన్నోకోరికలు ఉంటాయుంటారు. కోరికలంటూ వుంటే అక్కయ్య నిజంగా దానిమ్మపండే కోరుకుంటుంది మావూళ్లో దానిమ్మపళ్ళు ముచ్చుకైనా దొరకవు బజార్లో.

అనుకొనే కొద్దీ మరీ మరీ అవే ఆలోచనలు [illegible]. అక్కయ్యకి ఎలాగైనా ఒక్కపండు [illegible]పాయించి యివ్వాలి. ఎంతున్నాడిగితే యిస్తాడా [illegible]స్తాయివ్వడు. మనిషికి ఎంత స్వార్థం. త[illegible] [illegible]యుండు పెరిగి [illegible] మేము ఎందుకూ కొరగా కుండా పోయాము ఆయనకి. జబ్బుపడ్డప్పుడు రాత్రింబవళ్లు మంచం కాచుకొని ఉన్న మాకంటే [illegible] కొడుకు పిల్లలంటే ఎందుకంత మోజు!

కడుపుతోన్న వాళ్లు దానిమ్మపళ్ళు తింటే అలాంటి పిల్లలే పుడతారంటారు. అక్కయ్యకి నిజంగా దానిమ్మపండులాంటి కొడుకే పుట్టాలి.

ఏమైనా సరే అక్కయ్యకి దానిమ్మపండు తెచ్చి యివ్వదలచుకొన్నాను. బడికిపోయి పగలంతా అదే ఆలోచిస్తూ కూర్చున్నానారోజు. సాయంత్రం తోటలోకి వెళ్లాను. రంగడున్నాడు అక్కడే. బయటికి పోతాడేమోనని అలాగే కాచుకు కూర్చున్నాను. ఎంతసేపటికీ వెళ్లడం లేదు. యింతలో పంతులు బావిదగ్గర స్నానం చేస్తున్న చప్పుడు కాసేపటికి నన్నుకేకేసి పిలవసాగాడు. అంటే నేను పోయి నీళ్లకి దారి చేయాలన్నమాట. రంగడు అక్కడే కూర్చుని గోంగూర మడిలో కలుపు మొక్కలంటే పీకి పారేస్తున్నాడు. నేనూ వెళ్లి అక్కడే కూర్చున్నాను. రంగణ్ణి వెళ్లమంటే 'ఎందుక'ని అడుగుతాడేమోనని భయం వేసింది అందుకని మెదలకుండా అలాగే కూర్చున్నాను. కాసేపటికి పంతులు — నేను లేనను కొన్నాడు. కాబోలు — రంగణ్ణి కేకేశాడు. వాడు వెంటనే బయటికి పరిగెత్తాడు.

నేను ఆలస్యం చేయలేదు. గబుక్కుని చెట్టు దగ్గరికి పరిగెత్తాను. చేతులు వణుకుత ఉన్నాయ్. ఒళ్లంతా చలిజ్వరం వచ్చినట్టుంది. వెనక్కిపోదామా అనిపించింది. కాని వెంటనే బావ మాటలు గుర్తొచ్చాయి. నాకు తెలియకుండానే చేతులు కాయని తెంపేశాయి. వెంటనే నిక్కరు జేబులోకి కుక్కుకొన్నాను. జేబు పట్టలేదు. బలవంతాన నెట్టేసరికి కొన్త చిరిగింది. పండు లోపలికి పోయి జేబు యింతలావున తయారయింది. చొక్కా ఎత్తి పట్టుకొని బయటికొచ్చాను. మసక మసకగా ఉంది. యిప్పుడే పోతే ఎవరైనా కనిపెట్టేస్తారేమో! నెమ్మదిగా వెళ్ళి రంగడి దగ్గరికి పోయి కూర్చుని నేను కా[illegible] చేస్తూ వాణ్ణి లోపలికి పొమ్మన్నాను. పంతులు స్నానం ముగించి లోపలికి పోయాడు. బాగా చీకటి పడింది. వాకిట్లో నిలబడి పంతులుకు వెళ్తున్నానండి అని నమస్కారం చేసి బయలుదేరి వెనక్కి తిరిగి చూడకుండా నడవసాగాను. సందు మలుపు తిరిగాక ఒక్క ఉరుటున యిల్లు చేరు కొన్నాను.


పండు తీసుకెళ్లి అక్కయ్య కిచ్చాను. తీసు కొని 'ఎక్కడిదిరా' అని అడిగింది. మాస్నేహితుడి యింట్లోంచి తెచ్చానన్నాను. పండు పగలగొట్టి ఆత్రంగా కొసిని విత్తనాలు నోట్లో వేసుకొంది. రెండుసార్లు దవడ ఆడించి అలా ఆగిపోయింది. కళ్లంట నీరు చిమ్ముకొచ్చింది. వెంటనే లేచి యింట్లోకి పోయింది. తినకుండా పారెయ్యం దేమో అనుకొన్నాను నేను. కాని మర్నాడు పొద్దున్న దొడ్లో ఖాళీ తొక్కలు కనిపించినయ్. తృప్తిగా నిట్టూర్చాను.

నేను పడ్డ శ్రమంతా ఫలించినందుకు వేయి ఏనుగుల బలం వచ్చింది నాకు. యిహ పిడుగులు పడినా పరవాలేదనిపించింది. మామూలు వేళకే రొమ్ము విరుచుకొని బళ్ళోకి పోయాను, అంత తెగింపు ఎక్కణ్ణించి వచ్చిందో అర్థం కాలేదు నాకు.

తోట్లోకి పోయి చూశాను. మామూలుగానే గుడ్డలు వేళ్లాడుతూ ఉన్నయ్. నెమ్మదిగా వచ్చి వసారాలో కూర్చున్నాను. ఎప్పుడెప్పుడు బాంబు పగులుతుందా అన్నట్టు. కాని మధ్యాహ్నం దాకా ఏమీ జరగలేదు. అంతా మామూలుగానే ఉంది.

సాయంత్రం కూడా అలాగే గడిచింది. పంతులు సంగతి తెలుసుకొని మెదలకుండా వూరు కొన్నాడేమో ననిపించింది. అయితే ఆయన ముఖంలో మార్పేమీ అగుపించటంలేదు. సాయంత్రం దొడ్లోకి పోయాను. చెట్టుకి వేళ్లాడుతూ గుడ్డపీలిక నన్ను గేలిచేస్తూ ఉన్నట్టు వూగసాగింది. చీకటి పడబోతున్నా ఎవ్వరూ కనుపించలేదు. రంగడూ దాని దగ్గరకే వెళ్లలేదు. ప్రతిక్షణమూ నాకు భారంగా తయారయింది.

యిహ యిలా కాదని నేనే దగ్గరకు పోయి నిలుచున్నాను. ఉన్నట్టుండి 'పంతులు గారూ'అని కేక [illegible]శాను. అలాగే పంతులుగారొస్తూన్నాడా,



బుద్ధి బలానికి ! జ్ఞాపక శక్తికి ! !

# సుధీ ప్రకాశ్

# SUDHI PRAKASA

ఈ 20 వ శతాబ్దంలో బాహుబలానికన్న బుద్ధి బలానికి ఎంతో ప్రాధాన్యత, విలువ వున్నాయి.


సూక్ష్మబుద్ధితో వ్యవహరించవలసిన న్యాయవాదులు, న్యాయమూర్తులు, వ్యాపార సరళిని జాగ్రత్తగా గమనించవలసిన వ్యాపారస్థులు, విద్యార్థులు జ్ఞాపకశక్తికి, మా సుధీప్రకాశ్‌ను సేవించిన గొప్ప ఫలితములు పొందగలరని అనుభవ పూర్వకముగా తెలియజేయుచున్నాము.

ఋషిప్రోక్తములైన గొప్ప మూలికల తోను ఎ. బి. సరియు ఇ. విటమినులతోను మా ఫార్మసీయందు పెక్కు పరిశోధనలు సల్పి, తయారు చేయబడినది.

25 బిళ్లలు రు. 2—0—0 6 సౌన్సుల బుడ్డి రు. 2—8—0

# గానరంజని

# TONAL




ఈ దివ్య ఔషధము సేవించిన వారి యొక్క స్వరపేటికయందు శ్లేష్మము పొరలను తొలగించి, శ్రావ్యమైన కంఠధ్వనిని ప్రసాదించును. సభారంజన చేయవలసిన గాయక గాయనీమణులు, హరికథకులు పెద్ద నాటకములలో పాల్గొనునటులు, నిర్విరామంగా ఉపన్యసించే ఉపన్యాసకులు మొ॥ వారు వాడి యెడల కంఠమును బొంగురు పోనీయక ఆసాంతము ప్రజ మన్ననలు పొందుటకు ఎంతైనా ఉపయోగపడును.

40 మాత్రల సీసా రు. 2—0—0

శ్రీ లక్ష్మీనృసింహ

ఆయుర్వేద వైద్యశాల

డాక్టరు బి. వి. నారాయణాచార్యులు,

రాబర్ట్సన్ పేట, మచిలీపట్నం.

ఏజన్సీలు కావలెను


అలాగే పరుగెత్తుకు వచ్చాడు దొడ్లోకి. రంగడు నీళ్ళపొయ్యిముందు కూర్చుని మంటవేస్తూ ఉలికిపడి వెనక్కు తిరిగి చూశాడు.

"ఏమిట్రా!" అన్నాడు పంతులు.

నేను మెదలకుండా బాణీగుడ్డ చూపించాను. నిర్ఘాంతపోయా డాయన. కళ్ళు నిప్పులు కక్కసాగినయ్.

"ఒరే రంగాయ్" అని పొలికేక పెట్టాడు.

రంగడు ఎదురుగానే వున్నాడు గుడ్డు తేలవేస్తూ.

"ఏంరా ఏమైందిరా" అన్నారు పంతులు పిడికిలి బిగించి.

రంగడు ఎలక్ట్రిక్ షాకు తిన్నవాడిలా నిలబడ్డాడు. నోట్లోంచి మాట రావడం లేదు. వెర్రి చూపులు చూస్తూ వున్నాడు.

చెళ్ళున మోగింది చెంప.

గుడ్లనీరు కుక్కుకుంటూ "నాకు తెలియదు బాబూ" అని సణిగాడు.

వీపు మీద పిడుగులాంటి గుద్దు పడింది.

అదాటున ఉన్నాడేమో, పోయి నీళ్ళపొయ్యిమీద పడ్డాడు. కుండ దొర్లుకుంటూ పోయి గోడ వాలుగా పడింది. రంగడు పొయ్యిలో బోర్లా పడ్డాడు. మొహం మూడురాళ్ళమధ్యా ఇరుక్కుపోయింది. పొయ్యిలోంచి మంట మండుతూనే వుంది.

నాకు పిచ్చెత్తినట్లు అయింది. కెవ్వున కేక పెట్టాను. పోయి రంగణ్ణి భుజాలు పట్టుకుని లాగాను. అలాగే పడిపోయాడు నేలమీద. ఈలోగా ఇద్దరు ముగ్గురు పిల్లలు లోపలికి పరుగెత్తుకుంటూ వచ్చారు.

పంతులు మొహం పాలిపోయింది. మనిషి ఆకులాగా వూగిపోసాగాడు. లోపలకు పరుగెత్తుకుంటూ పోయి సిరానీసా పట్టుకొచ్చి రంగడి మొహంమీద కుమ్మరించాడు. వాడిమొహం నల్లగా భయంకరంగా తయారయింది. నోటితో ఏదో సణుగుతూ వున్నాడు.

పంతులు అలాగే భుజంమీద వేసుకున్నాడు వాణ్ణి. రోడ్డుంటపిచ్చివాడిలాగా పరుగెత్తసాగాడు. నేనూ ఆయనవెంట పడ్డాను. నాలుగు ఫర్లాంగులు అలా పరుగెత్తాక, ఆస్పత్రి వచ్చింది.

డాక్టరు లేడక్కడ. ఇంటికి కబురు చేస్తే ఓ అరగంటకు వచ్చాడు. ఏదో ఇంజక్షను రాసిచ్చాడు. పంతులు పరుగెత్తుకుంటూ పోయాడు, బజారుకి. మమ్మల్ని లోపలకు రానీయలేదు. ఆస్పత్రి మనుషులు.

నేనుపోయి మెట్లమీద కూర్చున్నాను. పొద్దుటి బట్టీ మనస్సంతా వికలంగా వుంది. పరిస్థితి ఇలా తయారవుతుందనుకోలేదు నేను. పంతులు ఎన్ని అన్నినా కళ్ళుమూసుకుని నిలబడదామనుకున్నాను నేను. కానీ ఆయన ఒక్కక్షణం కూడా నిలబడి ఆలోచించలేదు అవమానయుక్తోపెట్టుకుని చావగొట్టాడు. నాకు అగని విరక్తి పుట్టింది. పోయి పంతులుతో అసలు సంగతి చెప్పాలనిపించింది. కానీ ఇప్పుడు జరిగేదేముంది ?

రంగడి తల్లి గుండెలు బాదుకుంటూ వచ్చింది. గోలచేయవద్దని నోరు మూయించాడు వాచ్‌మన్. ఇంతలో పంతులు ఇంజక్షను పట్టుకుని లోపలికి పరుగెత్తాడు. మేము బయట పదిగంటల దాకా అలాగే కూర్చున్నాము.

పంతులు బయటికొచ్చాడు. వాళ్ళమ్మ ఆయనకు ఎదురుగా వచ్చి పెద్దగా ఏడవసాగింది. ఇంతలో అక్కడ మూగిన జనం సంగతి తెలుసుకుని ఆయన్ని నోటికొచ్చినట్లు తిట్టసాగారు. ఆయన మెదలకుండా నా భుజంమీద చేతులు వేసి "పోదాం పద" అన్నాడు.

రోడ్డుమీద కొచ్చాక "ఏమైందండీ" అని అడిగాను. ముఖం దాచుకున్నా పటిసంగా పెట్టి రోడ్డు ప్రక్కకు చూస్తూ, "బతికిపోయినట్లే నట" అన్నాడు నూతిలోంచి మాట్లాడుతున్నట్లు. ఆయన్ని బళ్ళో వదిలిపెట్టి నేను ఇల్లు చేరుకున్నాను. అమ్మ నాకోసం కంగారు పడుతోంది. నాన్న వెతకను పోయాడట. అక్కయ్య నిద్రపోతూ వుంది.

అమ్మతో జరిగిన సంగతంతా చెప్పాను. నిశ్చేష్టురాలయింది ఆమె. కాసేపాగాక నాన్న వచ్చాడు. ఆయన హాస్పిటలు దగ్గరకు పోయి వచ్చాడట! "వెధవ దానిమ్మపండుకోసం కుర్రాడికళ్ళు పీకేశాడు పంతులు" అంటున్నాడు. అమ్మ అసలు సంగతి చెప్పింది. నాన్న నన్ను దొడ్లోకి పిలిచి నోటికొచ్చినట్లు తిట్టాడు. ఈమాట ఎక్కడన్నా అంటే నా పరువూ, ఆయన పరువూ రెండూ మంటకలిసిపోతయ్ అన్నాడు. ఆఖరికి అక్కయ్యకి కూడా చెప్పొద్దన్నాడు. నేను తల వూపాను.

మర్నాడు పొద్దున రంగడితల్లి కులంవాళ్ళని పదిమందిని వెంటేసుకుని, బడికివచ్చి గోలచేయసాగింది. డాక్టరు పిల్లవాణ్ణిగుంటూరు తీసుకువెళ్ళమంటున్నాడట. లేకపోతే ప్రాణాలికే మోసం అన్నాట్ట.

పంతులు మెదలకుండా లోపలికి పోయి, పాస్ బుక్కు పట్టుకు వచ్చి ఫారంవ్రాసి నా చేతికిచ్చి "పిడివెంఎడి వెళ్ళండి, మూడువందలిస్తారు. తీసుకుపొండి. ఎక్కువ నాకెప్పుడూ కనుపించవద్దు" అన్నాడు. ఆమె వూరుకోలేదు. ఇంకా తిట్టిపోస్తూనే వుంది. నేనే వర్ది వాళ్ళని పోస్టాఫీసుకు తీసుకుపోయి డబ్బిప్పించాను.

వెనుదిరిగొస్తూ "పంతులుగారూ రంగిణ్ణి చూసివద్దాం" అన్నాను. ఆయన పుస్తకం అందుకుని అన్నాడు.

"ఒరేయ్ — జరిగిందేదో జరిగింది. ఇహ ఏర్పడుతుంది ఏంటిది. అదంతా ఒక పీడకలలాగుంది నాకు. మళ్ళీ అక్కడకుపోయి వాడి మొహం చూస్తే ఇహ నేను బతకటం కల్ల. కావాలంటే ఆ పుస్తకంలో ఇంకో, రెండువందలున్నాయ్, అవికూడా ఇచ్చేయ్ వాళ్ళకి."

నేను మాట్లాడలేదు. మధ్యాహ్నం ఆస్పత్రికి వెళ్ళి కనుక్కుంటే వాళ్ళు గుంటూరు వెళ్ళిపోయారని తెలిసింది.

సాయంత్రం స్నానం చేయలేదాయన,

మొదటినుండీ మంచంమీద దుప్పటి కప్పుకుని కూర్చున్నారు. నేను దగ్గరకుపోయి నేలమీద కూర్చున్నాను. ఆయన యిప్పుడిప్పుడే మాట్లాడుతూ ఆగిపోయినవాడిలాగు … అందుకుని మాట్లాడ సాగారు.

"…దేమ్, హనుమంతాయ్! ఒక్క విషయం చెప్తున్నాను నిజం. వాణ్ణి బిడ్డలాగా చూశాను నేను. చిన్న మోసం చేశాడు వాడు. అందుకే దేవుడిలా చేశాడు వాణ్ణి. లేకపోతే నే నెక్కడో చెట్టు దగ్గర కూర్చుంటే … ఏమిటి? … — అంతలావు పిల్లవాడు … ఎప్పటిలాగే మందులా ఉంది. ఇంతకా ఏమి … దేవుడు చూస్తూనే ఉంటాడు. … తీరాల్సిందే!"

గుండెల్లో దుఃఖం పొంగి పొర్లుతున్నట్లు ఉన్నాయ్ ఆయన మాటలు. తాను తాను కోరుతున్నాడా అనిపించింది నాకు. మొదటినుండా అలాగే కూర్చున్నాను. ఆయన యింకా ఆలోచిస్తూనే ఉన్నారు. 'నేను వస్తానండి' అని చెప్పి గదిలోంచి … శక్తి లేదు.

మర్నాడు ఒకే … నడుస్తున్నాను. కాని అదేమీ లేదు. పంతులు ఏమీ జరగనట్లు కూర్చుని ఉన్నారు. మర్చిపోవటానికి ఆయన శత విధాలా ప్రయత్నిస్తున్నారని తెలుస్తూనే ఉంది. కళ్ళు రాత్రంతా నిద్రలేనట్లు ఉబ్బిపోయి ఎర్రగా ఉన్నాయ్.

ఆ తర్వాత మామూలుగా పిల్లలకు సెలవులిచ్చేశారు. హైస్కూలులో చేరబోయే మేము పది కొండమందిమి మాత్రం శ్రద్ధగా రాత్రింబవళ్ళూ చదువసాగాము. రాత్రిళ్ళు కూడా బళ్లోనే నిద్రపోయేవాళ్లం.

తెల్లవారు ఝామున నాలుగింటికే లేపేవాడు పంతులు మమ్మల్ని. అందరిచేతా అప్పుడే చన్నీళ్ళ స్నానం చేయించేవాడు. మేము చలికి వణికేవాళ్లం. అయితే, ఆ స్నానం చేశాక, నిద్ర మా జోలికి వచ్చేది కాదు. తెల్లవారిందాకా చదువుతూనే ఉండేవాళ్ళం.

జూన్ నెలాఖరులో మా పరీక్షలు జరిగాయి. అంతా బాగానే వ్రాశాం కాని, ఒక కుర్రవాడు మాత్రం జ్వరం వచ్చి పరీక్షల మధ్యలోనే మానేశాడు.

పరీక్షలయిపోయాక ఏమీ తోచేది కాదు. ఊళ్లో ఒక సినిమా హాలు, యింకో టెంటూ ఉండేవి. ఉన్న రెండు సినిమాలు ఎన్నిసార్లని చూస్తాము. ఆ రోజుల్లో ఒక హాలులోకి కొత్త సినిమా వచ్చిందంటే మూణ్ణెల్లదాకా మారేది కాదు.

రోజూ బడికి పోతూనే ఉన్నాను. పంతులు ఆ పిదప కొడుకు దగ్గరకు పోనిచ్చాడు. రిజల్ట్సు వచ్చాక పెద్ద … వెళ్ళనిస్తానన్నాడు. … ఉన్నాను. రెండో దానిమ్మపండు ఎర్రగా ఉండి పగుళ్ళిచ్చింది.

అయినా దానివంక చూడ్డానికి భయమేసేది నాకు. పంతులుకూడా దాని సంగతి పట్టించుకోవం మానేశాడు.

ఒకనాడు మధ్యాహ్నం యింటికెళ్లేసరికి యిల్లు తాళం వేసి ఉంది. అక్కయ్యను అన్నయ్య తీసుకెళ్లారని తెలిసింది. … హాస్పిటల్‌కి. … ఉండరని. … ఎంత … తలుపులు తీసి లోపలికి పోయాను. ఒకగది మూలగా … ఉంది. … మందులకోసం … యింకా … ఉన్నాయట. … కెళ్ళి పడుకున్నాను. … ఉన్నాయ్. … ఒక … ఉంది. … చూస్తున్నాను.

యింకా ఎంతసేపు పడుతుందో. అక్కయ్య సుఖంగా ప్రసవిస్తుందో లేదోనని భయంపుట్టుకు రాసాగింది. దాంతో పనికిరాని విషయాలన్నీ తలలో తిరుగసాగాయి. నాన బతికుంటే ఎంత బాగుండేది. ఎంత మంచివాడు నాన! జైలులో మనుష్యుల్ని కొట్టేసారని ఎన్ని కబుర్లు విన్నాను నేను! ఆయన ప్రాణం తీసిన రాక్షసులు ఎవరో? రెండువందల … రూపాయలకి మనిషిని చంపుతారా. నాన ప్రాణం విలువ అంతేనా!

నవ్వొచ్చింది నాకు. నాన ప్రాణం విలువ రెండువందల ఎనభై మూడైతే, రంగడి ప్రాణం విలువ ఒక్క దానిమ్మపండే! కాని ఈ రెండో హత్యకు కారకులెవరు? నేనా? నేనెలా అవుతాను. దానిమ్మపండు దొంగిలించినంత మాత్రాన నేను వాడికళ్ళు పీకేయమని చెప్పానా? అయితే మరి, పంతులా? యీ దొంగతనం జరక్కపోతే ఆయన వాడినెందుకు కొడతాడు — … పోతడు?

ఆలోచించేకొద్దీ పిచ్చెత్తసాగింది. లేచి కూర్చున్నాను. నాన్న మందులు పట్టుకొస్తున్నాడు. వెనకాల బావా వాళ్ల అమ్మ కూడా వస్తోంది. నన్ను చూసికూడా ఏమీ మాట్లాడకుండా లోపలికి పోయారు వాళ్లు. నేనలాగే కూర్చున్నాను. ఏం చెయ్యడానికీ తోచటంలేదు.

అక్కయ్యకి నేనన్నట్టు మగపిల్లవాడే పుడతాడా, లేకపోతే ఆడపిల్ల అవుతుందా? అక్కయ్య కొడుకు ఎలా ఉంటాడు. నాలాగే ఉంటాడా. నేను కుర్రాణ్ణి ఎప్పుడూ నాతోటే తిప్పుతాను. నాదగ్గరే పెద్దవుతాడువాడు! వాడు పెద్దయితే అక్కయ్య ఎంత సంతోషిస్తుంది.

యింతలో నాయనమ్మ బయటికి వస్తూ ఉంది. నేను ఎదురు వెళ్ళి 'ఏమయింది' అని అడిగాను. "ఏమవుతుంది నాయనా! అప్పుడే … పోతికే. వా పీనుగాడే తిరిగొచ్చాడు. నాకిట్టాగైతే యింకా బాగా కనిపించటలేదు నాకు. నేనుపోయి కాఫీ పట్టుకొస్తాను. అప్పుడు లోపలికెళ్ళు." అంది.


నేను ఒక్క ఉదుటున వరండా మీదికి గెంతాను.


## డాక్టరుగా వుండండి!

ఇంటివద్ద వున్నప్పుడు పోస్టల్ ట్యూషన్ ద్వారా ప్రభుత్వ రిజిస్టర్డు కాలేజీనుండి డిప్లొమా పొందగలరు. ఉచిత ప్రాస్పెక్టస్‌నకు వ్రాయండి.

INDIAN HOMOEOPATHIC COLLEGE,
(A.W.) Jullundur City.

## పొడుగ్గా పెరగండి



మా క్రొత్త పద్ధతి ద్వారా మీ ఎత్తు పెంచుకోండి. స్త్రీలకు పురుషులకు తగినది. ఫలితములు తప్పక కలుగును. … 11/— పంపండి. జాబులు ఇంగ్లీషులో వ్రాయవలెను.

ACTIVITIES (D-86)
Kingsway, Delhi-9

## ఉచితము

మంచి ఆరోగ్యం సంపాదించడానికి పద్ధతుల … గురించి … ఉత్తరాల ద్వారాగాని సంప్రదించండి. ట్రయల్ ఉచితం. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.

M. A. LABORATORIES,
115/4, Kamla Nagar, Delhi-6.

## సినిమానటులు

మీరు సినీకారులుగాచేరి, నెలకు మంచిపరుమానం పొందవలెనన్నచో నేడే మాకు వ్రాయండి. ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషు లేక హిందీలో వ్రాయవలెను.

BOMBAY FILM SERVICE
(W.A.P.) Phagwara (N.R.)

లోపలికి గబగబా పరిగెత్తాను. మనస్సు ఉయ్యాల లూగసాగింది. జరిగిన గొడవలన్నీ మరిచిపోయాను.

అక్కయ్యని గదిలోంచి ప్రైవేటు రూము లోకి తీసుకుపోతున్నారు స్ట్రెచ్చరుమీద. అమ్మా నాన్నా వాకిట్లో నిలబడి వున్నారు మౌనంగా.

"అబ్బాయేడీ" అన్నాను అమ్మతో.

అమ్మ కొంగు నోట్లో కుక్కుకుని వరండా చివర కూలబడి తలబాదుకొంటోంది. నాకు గుండెల్లో రైళ్ళు పరిగెత్తాయి. నాన్నవేపు చూశాను. ఆయన నోరెత్తకుండా నన్నురమ్మని సైగచేసి గదిలోకి నడిచాడు.

టేబిలుమీద పిల్లవాడు పడుకొని ఉన్నాడు. అంతా బావ రూపమే. కాని చలనంలేదు. నిర్జీవంగా పడివున్నాడు.

గుండెమీద రాతిబండపెట్టి బాదినట్టు అయింది. తల టేబిలుకేసి బాదుకోసాగాను. నాన్న, చేయిగట్టిగా పట్టుకొని బైటికి లాక్కొచ్చాడు. ఆతర్వాత అమ్మని తీసుకొని అక్కయ్య గదివేపుకు పోయాడు.

నేను అలాగే నిలబడిపోయాను ఒంటరిగా. అక్కయ్యని ఎలా చూడనివ్వాలి! కుర్రవాణ్ణి పట్టుకొని రోడ్డుమీదపడి పరుగెత్తుదామనిపిస్తోంది. గదిలోకి పరిగెత్తబోయాను. కాని తలుపులు మూసుకుపోయి ఉన్నయ్.

జీవితంలో మిగిలిన ఒక్క ఆశా ఆరిపోయింది. ఇహ నేను అక్కయ్య మొహం చూడగలగడం అసంభవం. అస్పత్రి వెనకాలే రైలు పట్టాలున్నయ్. పిచ్చిగా పరుగెత్తాను అటుకేసి. పట్టాల వెంటపడి ఊరివేపుకి నడవసాగాను.

"భగవంతుడా, మామీద ఎందుకింత కసి నీకు" అని అరిచాను పెద్దగా ఏడుస్తూ. బావ చచ్చిపోయినప్పుడు కూడా ఏడవలేదు నేను.

భగవంతుడి సంగతి ఎత్తేసరికి ఒళ్ళు జలదరించింది. మనసులో ఒక్క మెరుపు మెరిసి నట్టయింది.

పంతులు అన్నమాట గుర్తొచ్చింది "దేవుడు చూస్తూనే ఉంటాడు. నన్ను దగా చేసినవాడు అనుభవించి తీరాల్సిందే—"

స్థాపితం 1920
రెడ్డి అండ్ కో. (రిజిష్టర్డు)
గోపాలపురం, తూ.. గో.. జిల్లా
కుష్ఠు బొల్లి మేహవాధ
వగైరా చర్మ సుఖ వ్యాధులకు ప్రత్యేక చికిత్స.
శాస్త్రీయము—
ఆయుర్వేద ఔషధములు లభించును
→ కేటలాగు సలహా ఉచితము.

"పంతులూ" అని పొలికేక పెట్టాను. చుట్టూ మానవ సంచారం లేకపోయేసరికి మనసులోని ఆలోచనలన్నీ వెర్రికేకలుగా మారుతున్నయ్.

"పంతులూ, నీ శాపమే నిజమయింది. కాని నిన్ను మోసం చేసింది నేను పంతులూ — నన్ను నాశనం చెయ్యి. నా ప్రాణం తీసెయ్ — చేతబడి చేయించు. కాని అన్నం పున్నెం ఎరుగని ఆ పసికందు ప్రాణాలు తీసుకొన్నావెందుకు—"

"ఆ భగవంతుడు మా బావ ప్రాణాలు దారుణంగా మింగాడు. నువ్వు అక్కయ్య జీవితానికి నిశ్శబ్దంగా సమాధి కట్టావు. నిన్ను నాశనం చేస్తాను — నీ ప్రాణం తీస్తాను యీ రోజే".

నేరుగా బడికిపోయాను. నేనేం చేస్తున్నానో నాకు తెలియడంలేదు. గోడదూకి దొడ్లో ప్రవేశించాను. యింట్లోకి పోదామంటే తాళం వేసివుంది. లోపలికి పోవాలి. పంతుల్ని అంతం చేయాలి.

దొడ్లోగునపంకోసం వెతకసాగాను. యింతట్లో దానిమ్మచెట్టు నా కంటపడింది. వెంటనే దానిమీదికి విజృంభించాను. కొమ్మలు ఒక్కొక్కటే మొదలంటా విరిచిపారేశాను. పిందెలన్నీదూరంగా విసిరికొట్టాను. పండు కాళ్ళకింద పడేసి తొక్కేశాను. అరిచేతులంతా ముళ్ళు గుచ్చుకుని రక్తమయం అయ్యాయి.

యింతలో తలుపు తెరుచుకొంది. పంతులు నిర్ఘాంతపోయి చూస్తూ "ఏమిట్రాయిదంతా!" అన్నాడు.

నేను ఒక్క గెంతున లోపలికిపోయి ఆయన చేయి పట్టుకొని యింట్లోకి లాక్కుపోయాను.

"పంతులూ నీకసి తీర్చుకొన్నావు. నువ్వు పిశాచానివి. రంగడి కళ్ళు అన్యాయంగా పీకేశావు. కాని నీ దానిమ్మపండు దొంగిలించింది నేను — నేనూ — తెలుసా! ఆరోజున నాకు శాపం పెట్టావు. కాని నీశాపం నాకు తగల్లేదు —నోరులేని మా అక్కయ్య బిడ్డకి కొట్టింది. నిన్ను యివ్వాళ బూడిద చేస్తాను." అంటూ ఒక్క గెంతు గెంతి ఆయన మెడ కరుచుకొన్నాను.

పంతులు విదిలించికొట్టాడు. నేలమీద బోర్లాపడ్డాను. చేతులో మోసుకెళ్ళి మంచం మీద పడుకోబెట్టాడు. కళ్ళల్లోకి సూటిగా చూడసాగాడు. రంగడి కళ్ళు పోయిన రోజు గుర్తుకొచ్చింది నాకు. 'యివ్వాళ నన్ను అంతం చేస్తాడీ పంతులు' అనుకొన్నాను. పొద్దుటినుంచీ అన్నంలేదు నాకు. నీరసంగా ఉంది. ఒళ్ళంతా రక్తం కారుతూ ఉంది, ముళ్ళు గుచ్చుకొని. తల బరువెక్కిపోయింది. కాసేపటికి స్పృహ తప్పింది.

కళ్ళు తెరిచేసరికి యిల్లంతా మసక మసకగా ఉంది. ఒంటిమీది రక్తం మరకలు ఎవరో కడిగేసినట్టుంది. అక్కడక్కడా కట్లు కట్టి ఉన్నయ్ ఒంటిమీద. నెమ్మదిగా పక్కకి తిరిగి చూశాను మంచం పట్టెకి తల ఆనించి కళ్ళు మూసుకొని ఉన్నాడు పంతులు. చేయి నా గడ్డానికి తగులుతూ ఉంది. మండిపోతూ ఉంది ఆయన ఒళ్ళు. నిద్రలో పలవరిస్తున్నట్టు ఏదో మాట్లాడుతూ ఉన్నాడు. "... రంగా... నిన్ను అన్యాయం చేశాను. దేవుడు నన్ను క్షమించడు... రంగా... రంగా... దేవుడు... బాబూ హనుమంతూ నువ్వు కూడా మోసం... మనుష్యుల్నియిక ఎట్లా నమ్మడం... మనుష్యులు... హా..."

నేను లేచి కూర్చున్నాను. ఒళ్ళంతా కట్లు కట్టి ఉన్నయ్. చేతులు సరిగా ఆడటం లేదు. అది నిద్రయిందీ..ఏమయిందీ తెలియడంలేదు. ఒళ్ళుమాత్రం నిప్పులాగా కాలిపోతూ ఉంది. పలవరింతలు యింకా అలాగే వస్తున్నయ్.

"మనుష్యుల్ని ఎట్లా నమ్మడం..."
"హనుమంతూ నువ్వుకూడా...."
"బాబూ...రంగా...దేవుడు క్షమించడు."

గుండెలు తరిగి ముక్కలు చేస్తున్నట్టు ఉంది ఒక్కొమాట! ఈయన ఎంత క్షోభపడుతున్నాడు! అసలే జీవితంలో దగాపడిన మనిషి. ఆయన్ని 'నా' అనే వాళ్ళెవరూ లేరు ప్రపంచంలో. దానికి తగ్గట్టు సొంత బిడ్డలాగా చూసుకొన్న నేను దారుణంగా మోసగించాను. నామీద గుడ్డి నమ్మకంతో ఒక అమాయకుణ్ణి నాశనం చేశాడాయన.

ఎవరిది తప్పు!

వీపుమీద కొరడాతో కొడుతున్నట్టుగా ఉంది. యిక అక్కడ నిలవలేకపోయాను. పిచ్చివాడిలాగా రోడ్డంటపడి ఏటి ఒడ్డుకు చేరుకొన్నాను. మెత్తటి యిసకలో నడుస్తూ ఉంటే కాళ్ళు కూరుకుపోతూ ఉన్నయ్. యిక నడవలేక అక్కడే కూలబడిపోయాను.

ఉష్ట్రపక్షిలాగ యిసకలో తలదూర్చి నిశ్శబ్దంగా గుండెలు పగిలేట్టు రోదించాను. ఈమాటు కేకలు పెట్టలేదు.

* * *

మరి మాట్లాడలేదు హనుమంతరావు. తల గోడ కానించి మౌనంగా కళ్ళు మూసుకొన్నాడు.

నాకు తెలుసు యింకా చెప్పేట్టయితే బోలెడు కథ మిగిలి ఉందని. కాని అప్పటికే మనస్సంతా బరువెక్కిపోయింది. కడుపులో దేవుతున్నట్టుంది నాకు. కాళ్ళు తిమ్మిరి పట్టినయ్. సర్దుకొంటూంటే దానిమ్మపండు ముక్క చేతికి తగిలింది. ఒళ్ళు జలదరించింది. చేతులోకి తీసుకొని లేచి నిలబడి విసిరికొట్టాను. పెంకుటింటిమీదుగా దొర్లుతూ చిన్నాభిన్నమై విత్తనాలు అన్నివేపులకీ చెదరిపోయాయి.

గుండెలు పగిలి తునాతునకలైతే దానిమ్మ గింజల్లాగే ఉంటాయి కాబోలు అనిపించింది.

*